International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.4, Issue-6(1), June, 2017
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

# పాల్కురికి సోమనాథుడి బసవపురాణం, పండితారాధ్యచరిత్రల్లో వృక్ష సంపద

యాళ్ళ వి వి ఎస్ సత్యనారాయణ
పరిశోధక విద్యార్థి
తెలుగు విభాగం
హైదరాబాదు విశ్వవిద్యాలయం
హైదరాబాద్.

## పరిచయం:

పాల్కురికి సోమనాథుడు పాల్కురికి గ్రామంలో రమారమి క్రీ.శ. 1240 ప్రాంతంలో జన్మించాడు. ఇతని తల్లిపేరు శ్రియాదేవమ్మ. తండ్రి పేరు విష్ణురామిదేవుడు. ఈయన జన్మస్థలం పాలకుటికి. ఇప్పటి పాలకుర్తి. అక్కడ ఉన్న దైవం సోమేశ్వరుని పేరే అతని పేరు. ఈయన దీక్షా గురువు గురులింగం. కవితా గురువు కరస్థలి విశ్వనాథయ్య. వేరొక గురువు కట్టకూరి పోతిదేవర. ఈయన వీరశైవ సిద్ధాంతాలను, మత ప్రచారాన్ని తన సాహిత్యంద్వారా ప్రజలకు తెలిపి ప్రజలను చైతన్యవంతులుగా చేశాడు. సాహిత్యం ద్వారా వీరశైవ మత ప్రచారం చేసిన కవులలో ఇతడు అగ్రగణ్యుడు.

## బసవ పురాణం:

పాల్కురికి సోమనాథుడి రచనలలో రెండవకృతి బసవ పురాణం. ఇది వీరశైవ సిద్ధాంతాలకు ప్రతీక. సోమన రచించిన మొదటి ద్విపద కావ్యం బసవపురాణం. ద్విపదకావ్య పద్ధతికి మార్గమేసినవాడుగా సోమన ప్రఖ్యాతి పొందాడు. ద్విపదను గ్రహించడంలో సోమన ప్రధాన ఉద్దేశం అది దేశిచ్ఛందస్సు కావడమే. జనసామాన్యానికి అందుబాటులో ఉండి భాషా విషయంలో జానుతెనుగు ఎలాగో, ఛందో విషయంలో ద్విపద కూడా అలాంటిదేనని భావించాడు. ఈ బసవపురాణం సులభశైలిలో ఉండడంచేత గ్రంథం పూర్తయినప్పటినుండి మెరుపు తీగలాగ ప్రజాసామాన్యాన్ని ఆకర్షించి సోమనాథుని వైదుష్యాన్ని, కవితా శక్తిని ప్రకటించి బసవుడిపై భక్తిని ప్రబోధించింది. సోమనాథుడు శివకవిగా పేరు ఘడించడానికి గల ప్రధానకారణం ఈ గ్రంథమే. ఈ గ్రంథ రచన అతనికి మహోత్సాహాన్ని కలిగించింది. దీని తరువాత రచనలన్నింటిలో దీనిని పేర్కొన్నాడు.

## పండితారాధ్య చరిత్ర:

పాల్కురికి సోమనాథ కవి రచించిన తెలుగు గ్రంథాలలో చిట్టచివరి రచన పండితారాధ్య చరిత్ర. బసవ పురాణం 'పురాణం' పేరుతో ఉన్న మొదటి తెలుగు గ్రంథమైనట్లే తెలుగు సాహిత్యంలో 'చరిత్ర' అనే పేరుతో ఉన్న మొదటి గ్రంథం పండితారాధ్య చరిత్ర. ఇది శ్రేష్ఠమైన గ్రంథం. ఇది మల్లికార్జున పండితారాధ్యుడనే ఒక వ్యక్తి చరిత్ర

అని పేరుని బట్టి మనకు తెలుస్తుంది. ఇందులో పండితుని జననం గురించి చెప్పిన తర్వాత అతడు వీరశైవాచార మత సంప్రదాయాలను స్థాపించటం, భక్తుల చరిత్ర, అతని దీక్షా విధానం, వీరశైవాన్ని స్థాపించినప్పుడు చేసిన అన్యమత ఖండన మొదలైన కొన్ని వివరాలున్నాయి. బసవుడి సమకాలికుడైన పండితారాధ్యుని చరిత్ర ఇందులోని కథాంశం. పండితారాధ్యుడు బసవేశ్వరునిలాగే శైవమత ప్రచారం కోసం జీవితాన్ని ధారపోసిన శివభక్తుడు. కన్నడ దేశంలో బసవేశ్వరుడు, ఆంధ్రదేశంలో మల్లికార్జున పండితుడు ఏకకాలంలో అన్యమతాలపై దాడిచేసి శైవ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరులు. ఈ పండితారాధ్య చరిత్ర ఐదు ప్రకరణాల గ్రంథం.

ఈ పండితారాధ్య చరిత్ర తర్వాత దండి దశకుమార చరిత్రను కేతన ఆంధ్రీకరించాడు. చరిత్ర అంటే ఒక మత సంబంధం గల వ్యక్తి చరిత్ర కంటె రాజకుమార చరిత్రలు మేలని కేతన అభిప్రాయమేమో. సంస్కృతంలో చరిత్ర నామమయ్యు స్ఫురింపగా కేతన దానిని తెలుగులోకి తెచ్చినట్లు కనిపిస్తుంది. అదేవిధంగా కేయూరబాహు చరిత్ర, విక్రమార్క చరిత్ర, మనుచరిత్ర, వసుచరిత్ర, రాజశేఖర చరిత్ర, దశరథరాజ నందన చరిత్ర మొదలైనవి వచ్చాయి. ఉద్భటారాధ్య చరిత్ర, వాల్మీకి చరిత్ర, అన్నమాచార్య చరిత్ర వంటి రాజేతర చరిత్రను తెలిపే గ్రంథాలు కూడా వచ్చాయి. వీటిలో దశకుమార చరిత్ర తప్ప అన్నీ ఒక ప్రత్యేక వ్యక్తి చరిత్రను తెలిపినవే. ఈ విధంగా పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర ఒక విధమైన కావ్య పద్ధతికి మార్గదర్శకమైందని చెప్పవచ్చు.

పాల్కురికి సోమనాథుడి బసవపురాణం, పండితారాధ్య చరిత్రలలో వృక్షసంపదలో భాగంగా పుష్పాలను, ఫలాలను, చివుళ్ళను, చెట్లను వాటిని వినియోగించిన తీరును తెలపడం ప్రస్తుత వ్యాసోద్దేశం.

## పుష్ప సంపద:

చెట్లలో 4 లక్షల రకాలున్నాయి. వీటిలో 2,50,000 చెట్లు పూలను పూస్తున్నాయి. అతి పెద్ద పువ్వును పూసే చెట్టు 'పుయార్లై మాండి' ఈ చెట్టు బొలీవియా దేశంలో పెరుగుతుంది. ఈ మొక్క పుట్టిన తరువాత 150 సం.కు పువ్వు పూస్తుంది. పూలగుత్తి 107 మీటర్ల ఎత్తువరకు పెరుగుతుంది. పువ్వు పూసి రాలిపోగానే ఈ చెట్టు చనిపోతుంది. పుష్ప సంపదలో భాగంగా కవి ప్రకృతిలో దర్శించిన పుష్పాలను, శివపూజకు వినియోగించిన పుష్పాలను కింద తెలపడం జరిగింది.

## ప్రకృతి దర్శనం:

బసవపురాణం మూడో ఆశ్వాసంలో సకలేశ్వర మాదిరాజయ్య కథలో శివుణ్ణి నాదార్చనతో కొలుస్తూ కాలం గడుపుతుండగా పరమ శివభక్తి శిఖామణి అయిన మల్లరుసు గాథను వింటాడు. మల్లరుసు భక్తి పారమ్య గురుత్వాన్ని, శివభక్తి తత్వ అనుభవ సమగ్రతను శివభక్తులందరూ అనేక విధాలుగా పొగడడంతో శ్రీగిరి(శ్రీశైలం) పర్వతం వెళ్ళి కోరికతీర మల్లరుసును సందర్శించుకోవాలని మాదిరాజయ్య శ్రీశైలం చేరుకున్న సందర్భంలో ఆ పర్వతాన్ని ఎక్కుతూ కొండ చరియల్లో కింద పేర్కొన్న రమణీయమైన పుష్పలతలను చూశాడు.

"యొకపువ్వు విరవాది యొకపువ్వు మల్ల
యొకపువ్వు సేవంతి యొకపువ్వుగోఁగు
నొకపువ్వు గరవీర మొకపువ్వుగలువ
యొకపువ్వుదామర యొకపువ్వు మొల్ల
యొకపువ్వుగోరంట యొకపువ్వుజాజి
యొకపువ్వు సెంగల్వ యొకపువ్వు మొగలి" **(బ.పు, తృ.ఆ, పుట – 76)**

పై పద్యంలో విరవాది, మల్లె, చేమంతి, గోగు, కరవీర, కలువ, తామర, మొల్ల, గోరంట, జాజి, చెంగల్వ, మొగలి మొదలైన పువ్వులను సకలేశ్వర మాదరాజయ్య శ్రీశైలం కొండ చరియల్లో దర్శించడం జరిగింది.

**శివపూజకు వినియోగించిన పుష్పాలు:**

పండితారాధ్య చరిత్ర పురాతన ప్రకరణంలో పండితారాధ్యుడు శివపూజకు కోసుకొచ్చిన పుష్పాల వివరాలు ఈ క్రింద వివరించడం జరిగింది. సాధారణంగా పువ్వులను పూజలో వినియోగించడానికి గల ప్రధాన కారణం అందులో ఔషధ గుణాలు ఉండడమే. కాబట్టి దేవుడిని భక్తితో పూజించిన, భయంతో పూజించిన అంతిమ సత్యం అందులో ఉండే ఔషధగుణాలు మనిషులకు చేరి ఆరోగ్య వంతులుగా వర్ధిల్లడమే.

"చేవంతి పుష్పముల్ సెచ్చెరఁ గోసి
విరజాదులఁ గోసి
మల్లికాపుష్పముల్ మాపటి కునిచి
త్రెంచివైచిన చెంచుదేవుని పురికిఁ
బంచిన మారేడుఁ బత్తిరిఁ గోసి
యర్కపదంబు దా హరుఁ బూన్ప నిచ్చు
నర్కపుష్పంబు లత్యర్థి తోఁ గోసి
నొప్పారుఁ దామర లొకకొన్ని గోసి
యెల్లపుష్పంబుల నుల్లసమాడు
నల్లఁగల్వలు సమున్నతిఁ గొన్ని గోసి
పరిమళావృత భృంగపక్షోపనిహతిఁ
నుగ్రతంధపుఁబువ్వు లోలి వర్జించి
కేతకిపుష్పముల్
మొల్లపుష్పంబుల. **(పం.చ. పు.ప్ర పుట – 63, వ – 117)**

పర్వత ప్రకరణంలో పరుసలింగార్చన చేసే తీర్థయాత్ర సమూహాలు శ్రీ పర్వత మల్లికార్జునుణ్ణి సేవించుకోవడానికి తరలి వస్తుండగా ఆ యాత్రికులు నిత్య విధులు నిర్వర్తించటానికి లింగార్చనలు

నిర్వహించటానికి భక్తులు అన్ని సదుపాయాలు సమకూరుస్తూ సహకరిస్తున్నారు. జంగాలు, భక్తులుశివుణ్ణి అర్చించడం కోసం గోగుపూలు, అశోక పుష్పాలు, పొగడపూలు, గేదంగి(మొగలి) పుష్పాలు, మల్లెపూలు, చామంతిపూలు, జాది(జి) పూలు, తామరపూలు, కలువపూలు, కింశక(మోదుగ) పుష్పాలు, కలివెపూలు, తంగెడు పూలు, ములగ పుష్పాలు, కాంచనపుష్పాలు, గంటె పుష్పాలు, మారేడు పుష్పాలు, మంగపూలు, గోరింట పుష్పాలు, గొమ్మి పుష్పాలు, చెంగల్వ పుష్పాలు, వెలగపూలు మొదలైన రక రకాల పుష్పాలను కోసం సేకరించుకున్నారు.

"గోఁగు బుష్పములు, నశోకపుష్పముల్, వొగడ
పుష్పముల్, గేదంగిపుష్పముల్, మల్లె
పుష్పముల్, సేవంతిపుష్పముల్, మొల్ల
పుష్పముల్, గరవీరపుష్పముల్, దుమ్మి
పుష్పముల్, జిల్లేడుఁ బుష్పముల్, రేల
పుష్పముల్, గురివిం దపుష్పముల్, వొన్న
పుష్పముల్, విరవాది పుష్పముల్, ములక
పుష్పముల్, వ్రాకుడుపుష్పముల్, జాది
పుష్పముల్, దామర పుష్పముల్, గలువ
పుష్పముల్, గింశుక పుష్పముల్మ్ సురగి
పుష్పము, లుమ్మెత్తపుష్పముల్, గ్రోవి
పుష్పముల్, గుమ్మడుపుష్పముల్, గలివె
పుష్పముల్, దంగేడుపుష్పముల్, ములగుఁ
బుష్పముల్, గాంచన పుష్పముల్, గంటె
పుష్పముల్, మారేడుపుష్పముల్, మంగ
పుష్పముల్, గోరింటపుష్పముల్, గొమ్మి
పుష్పముల్, సెంగల్వపుష్పముల్మ్ వెలఁగ
పుష్పముల్, మొదలైన పుష్పముల్ గొనుచు" **(పం.చ.ప.ప్ర పుట – 238, 239** వ **– 481)**.

**ఫల సంపద:**

ఫలాలు లేదా పండ్లు చెట్టు నుంచి వచ్చే తిను పదార్థాలు. రకరకాల పండ్లు వివిధ రుచులలో మనకు ప్రకృతిలో లభిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వేయిరకాల పండ్లు ఉన్నాయి.

**ప్రకృతి దర్శనం:**

బసవపురాణం మూడోఆశ్వాసంలో సకలేశ్వర మాదిరాజయ్య శ్రీగిరి(శ్రీశైలం) పర్వతం వెళ్ళి కోరికతీర మల్లరుసును సందర్శించుకోవాలని శ్రీశైలం చేరుకున్న సందర్భంలో ఆ పర్వతాన్ని ఎక్కుతూ  కొండ చరియల్లో కింద పేర్కొన్న ఫలాలను చూశాడు.

"యొకవండు సహకార మొకవండునిమ్మ
యొకవండునారింజ యొక్క వండరఁటి
యొకవండు నేరేడు నొకవండు వెలఁగ
యొకవండుఖర్జూర మొక్కవం డీత
యొకవండు దాడిమం బొకవండు మోవి
యొకవండుగంగరే గొకవండు వనస" **(బ.పు.తృ.ఆ, 76 పుట)**

పైన పేర్కొన్న వాటిలో మామిడి, నిమ్మ, నారింజ, అరటి, నేరేడు, వెలగ, ఖర్జూరం, ఈత, దానిమ్మ, మోవి, గంగరేగు, పనస మొదలైన పండ్ల రకాలను ప్రస్తావించడం జరిగింది.

**శివపూజకు వినియోగించిన ఫలాలు:**

పండితారాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో పరుసలింగార్చన చేసే తీర్థయాత్ర సమూహాలు శ్రీ పర్వత మల్లికార్జునుణ్ణి సేవించుకోవడానికి తరలి వస్తుండగా ఆ యాత్రికులు నిత్య విధులు నిర్వర్తించటానికి, లింగార్చనలు నిర్వహించటానికి భక్తులు అన్ని సదుపాయాలు సమకూరుస్తూ సహకరిస్తున్నారు. జంగాలు, భక్తులు శివుణ్ణి అర్చించడం కోసం ఆ పర్వత ప్రదేశాలలో పండిన రేగుపండ్లు, మామిడిపండ్లు, ఈడెపండ్లు, నేరేడుపండ్లు, మొరలి పండ్లు, ఖర్జూరపండ్లు, పరికెపండ్లు, హింతాలంబుపండ్లు, జీడిపండ్లు, జిడిముడిపండ్లు, జానపండ్లు, దానిమ్మ పండ్లు, మేడిపండ్లు, జిఋనెల్లిపండ్లు, మొలుగు పండ్లు, మారేడు పండ్లు, బలుసుపండ్లు, చిరివింద పండ్లు, తుమికి పండ్లు, నారంగపండ్లు, అనటిపండ్లు, గజనిమ్మ పండ్లు, కలివె పండ్లు, గుమ్మడిపండ్లు, వెలగపండ్లు, గలుజువ్విపండ్లు, ద్రాక్షపండ్లు, మాదీఫలాలు, రావిపండ్లు, మర్రిపండ్లు, వేపపండ్లు, గొడపుడు పండ్లు, బుడమపండ్లు, జంబీర పండ్లు, పనస పండ్లు, పులుపుడు పండ్లు, పాలపండ్లు, చిలవిలి పండ్లు, అరిగిపండ్లు మొదలైన రకరకాల పండ్లు సంగ్రహించినట్లు కింది పద్యం వల్ల తెలుస్తుంది.

"ఖండితమతి నారఁ బండిన రేను
పండ్లును, మామిడి పండ్లును, నీడె
పండ్లును, నేరేడుఁబండ్లును, మొరలి
పండ్లు, ఖర్జూరంబు పండ్లును, పరికె
పండ్లు, హింతాలంబు పండ్లును, జీడి
పండ్లును, జిడముడిపండ్లును, జాన
పండ్లును, దానిమ్మపండ్లును, మేడి
పండ్లును, జిఋనెల్లిపండ్లును, మొలుగుఁ
బండ్లును, మారేడుఁబండ్లును బలుసుఁ

International Journal of Academic Research
ISSN: 2348-7666; Vol.4, Issue-6(1), June, 2017
Impact Factor: 6.023; Email: drtvramana@yahoo.co.in

బండ్లును, సిరివిందపండ్లును, దుమికి
పండ్లు, నారంగంబుపండ్లును, నసఁటి
పండ్లును, గజనిమ్మపండ్లును, గలివె
పండ్లును, గుమ్మడిపండ్లును, వెలఁగ
పండ్లును, గలుజువ్విపండ్లును, ద్రాక్ష
పండ్లు, మాదిఫలం బుపండ్లును, రావి
పండ్లు, న్యగ్రోధంబు పండ్లును, వేఁప
పండ్లును, గొడపుడుఁబండ్లును, బనస
పండ్లును, పులుపుడుఁబండ్లును, బాల
పండ్లును, జిలివిపండ్లు ను, నరిగి
పండ్లును, మొదలైనపండ్లు"

ఇంకా వెల్లంకి కాయలు, రేమిడికాయలు, చిగురులు, ఇప్పపువ్వులు, తేనెలు మొదలైనవన్నీ అడవిలో తిరిగి సేకరించుకున్నారు. వీటన్నింటితో శివుణ్ణి అర్చించుకున్నారు.

"వెల్లంకి కాయలు, రేమిడికాయలు, గలివె
కాయలు, మామిడికాయలుఁ, జిగురు
నిప్పపువ్వులుఁ, దేనె లివి యాదిగాఁగ
దప్పక ఘనవనాంతరములఁ గొనుచు
వేగంబ తమతమ వేలంబులకు స
మాగతులై యీశ్వరార్చనఁ జేసి" **(పం.చ.ప.ప్ర. పుట ప – 239, వ – 482).**

**ఉమ్మెత్త కాయలు తింటే వెర్రి కలగడం:**

పండితారాధ్య చరిత్ర దీక్షాప్రకరణం సూరసానమ్మ కథలో సూరసానమ్మ గొప్ప శివభక్తురాలు. పోరండ్ల అనే అగ్రహారం ఆమె నివాసస్థలం. ఈమె భర్త కైలాసవాసి అయినా ఆమె వీరమాహేశ్వరాచారాన్ని నిర్వహిస్తూ ఉండేది. నిత్యనిరంతరం జంగమారాధనలకేమీ కొదవలేకుండా నియమ పాలనం చేస్తూనే ఉండేది. అయితే ఆ అగ్రహారంలోని విప్రులందరూ మూఢులై ఆమెను బాధించాలని నగరాధిపతికి ఉమ్మెత్తకాయలు తిన్నట్టు వెర్రిపోకడలు పోతుందని ఆమెపై నిందలు మోపి చెప్తారు. ఈ కథలో ఉమ్మెత్త కాయలు తింటే వెర్రికలుగుతుందని చెప్పడం జరిగింది.

"యరయు నుమ్మెత్తకాయలు దిన్న యదియొ
మరులుగొన్నదియొ మున్ మతిదప్పినదియొ". **(పం.చ.దీ.ప్ర.పుట – 29)**

## వృక్ష సంపద:

చిన్న గడ్డిపూచ నుండి వటవృక్షం వరకూ మొత్తం ౪ లక్షల రకాల చెట్లు భూమిపై పెరుగుతున్నాయి. కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి గీతోపదేశం చేస్తూ కృష్ణభగవానుడు ఓ మాట అన్నాడు. అది 'వృక్షాల్లో నేను అశ్వత్థవృక్షాన్ని' ఇక్కడ అశ్వత్థవృక్షానికి గల ప్రాముఖ్యత గురించి మనకు తెలుస్తుంది. సంతానం కోసం వేపచెట్టుకూ, రావిచెట్టుకూ పెళ్లి జరిపే ఆచారం మన భారతదేశంలో కలదు. ఇందులో కొంత హేతువు కూడా కలదు. వేపచెట్టు గాలి పీలిస్తే ఊపిరితిత్తులకు మంచిదని ఆయుర్వేదం చెబుతోంది. రావిచెట్టు గాలి రక్తపోటును నియంత్రిస్తుందని ప్రాచీన గ్రంథాలు తెలియజేస్తున్నాయి. ఆ ఔషధీకృత పవనాలు సంతానలేమిని కూడా పోగొట్టగలవని కొందరి విశ్వాసం. వృక్ష మహాత్యాన్ని ఆధునిక వైద్యం కూడా అంగీకరించింది. ఇప్పటికీ నూటికి 60% పైగా ఔషధాల్లో మొక్కలో, బెరడులో ఉన్నాయి. కంటికి ఒత్తిడిగా అనిపించినప్పుడు కాసేపు పచ్చని చెట్లను చూడాలంటారు. మానసిక సమస్యలున్నవారు ధ్యానం లాంటి ఏకాంత స్థితిలో పచ్చదనాన్ని చూస్తూ కూర్చోవడం 'గ్రీన్ థెరపీ'లో భాగంగా చెప్పవచ్చు.

అదేవిధంగా మన భారతీయ సంప్రదాయంలో పండగలన్నీ చెట్టుతోనో, మొక్కతోనో ముడిపడినవే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురంలో ఆషాఢ మాసంలో శ్రీ మరిడమ్మ అమ్మవారి జాతర జరుగుతుంది. ఈమెకు ఉయ్యాల తాళ్ళ ఉత్సవం కోసం రెండు తాటిచెట్లకు ఉపవాసం చెప్పి వాటిని ఆలయం దగ్గరకి తీసుకొచ్చి ఉయ్యాల కడతారు. అమ్మవారి స్వరూపిణిగా భావించే గరగలను ఆ ఉయ్యాలలో ఊపుతారు. ఆదిలాబాద్ జిల్లాలో జరిగే నాగోబా జాతర గోండు గిరిజనుల ఉత్సవం. వారికి నాగోబా పచ్చదనాన్ని కాపాడే పెద్ద దేవుడు. తెలంగాణ బతుకమ్మ పండగంటే పూలూ మొక్కలే. ఇక ఆషాఢ బోనాల్లో వేపాకులు ఉండాల్సిందే. సమ్మక్క సారలమ్మలైతే సాక్షాత్తూ వనదేవతలే. దసరా రోజు జమ్మిచెట్టుకు పూజ చేయడం సంప్రదాయం. కార్తీకమాసంలో ఉసిరిచెట్టు కింద భోజనం చేయాలంటారు. వినాయక చవితికి రకరకాల ఆకులతోనే స్వామికి అలంకారం. నవకళేబరోత్సవం సందర్భంగా పూరి జగన్నాథుడి విగ్రహాన్ని చెట్టు కాండంతోనే తీర్చిదిద్దుతారు. సురాసుర యుద్ధంలో రాక్షసుల ధాటికి తట్టుకోలేక శివుడు బిల్వవృక్షంలో, విష్ణువు రావిచెట్టులో, సూర్యభగవానుడు వేపచెట్టులో దాక్కున్నారు. అధర్వణ వేదంలోని శాంతిమంత్రంలో 'వనస్పతయః శాంతిః' అంటూ వృక్షసంపదకూ శాంతి జరగాలని కోరుకుంటారు. పండగలూ పురాణాల ద్వారా చెట్ల ప్రాధాన్యం చెప్పారు పెద్దలు. సోమనాథుడి బసవపురాణం, పండితారాధ్య చరిరలలో తెలపబడిన వృక్షాలను గురించి చూద్దాం.

## ప్రకృతి దర్శనం:

బసవ పురాణం మూడో ఆశ్వాసం సకలేశ్వర మాదిరాజయ్య కథలో సకలేశ్వర మాదిరాజయ్య శివుణ్ణి నాదార్చనతో కొలుస్తూ కాలం గడుపుతాడు. ఆయన పరమ శివభక్తి శిఖామణి గాథను వింటాడు. అది ఏమిటంటే మల్లరుసు అని ఒక మండలేశ్వరుడు పూర్వం రాజ్యసుఖ కాంక్షను వదిలి శ్రీగిరికి చేరుకుంటాడు. ఆయన

శ్రీశైలబిల్వవనంలో పరమ యోగీశ్వరుడై ఉన్నాడని మాది రాజయ్య విన్నాడు. ఆయన శివభక్తిని గురించి శివభక్తులందరూ అనేక విధాలుగా పొగడడంతో శ్రీగిరి పర్వతం వెళ్ళి కోరికతీర మల్లరుసును సందర్శించుకోవాలని మాదిరాజయ్య గారు శ్రీశైలం చేరుకున్న సందర్భంలో చెట్ల రకాలను కింద చూడవచ్చు.

"ఒకగొమ్మశోకంబు నొకగొమ్ముసురభి
యొకగొమ్ము న్యగ్రోధ మొకగొమ్ముగ్రముక
మొకగొమ్ముఘనసార మొకగొమ్ము సెఱకు
నొకగొమ్మునందనం బొకగొమ్ముదిలక
మొకగొమ్ముసంపకం బొకగొమ్ముగోవి
యొకగొమ్ముమందార మొకగొమ్ము వకుళ
మొకగొమ్ముమారేడు నొకగొమ్ముపొన్న" **(బ.పు తృ.ఆశ్వాసం: 72 పుట)**

పైన పేర్కొన్న వాటిలో అశోకం, సురభి, మర్రి, చింత, కురవకం, పోకచెట్టు, చెరకు, నందకం, తిలకం, చంపకం, మందారం, వకుళం, మారేడు, పొన్న మొదలైన చెట్ల రకాలను దర్శించడం జరిగింది.

వాల్మీకేశ్వరుడు ఒడయనంబికి బానిస. ఈయన ఒక వనంలో ప్రవేశించినప్పుడు ఆ వనంలో అతనికి కనిపించిన చెట్లను గురించి కింద పేర్కొనడం జరిగింది.

"మూక చింతలవడి మోక మామిళ్ల
వాక నొప్పెడు సరోవరము నీక్షించి
పారిజాత వకుళ బంధూకకర్ణి
కారక్రముకకోవిదారముల్గడచి
చందన ఘనసార చంపకాశోక
మందార తరువుల కందువదాఁటి
యిమ్ముల మాదిఫలమ్ముల కురవ
కమ్ముల నారికేళమ్ముల క్రేవ" **(బ.పు చ.ఆ: 107 పుట)**

పైన పేర్కొన్న వాటిలో గున్నమామిళ్ళు, పారిజాత వృక్షాలు, పొగడచెట్లు, మోదుక తుప్పలు, గన్నేరు, పోకచెట్లు, కోవిదాతరులు, చందనం, చంపకం, అశోక, మందారచెట్లు, మాదిఫలాలు, గోరింట, నారికేళ తరువులు కనిపించాయి.

**వైద్యంలో వినియోగించిన చివుళ్ళు:**

బసవ పురాణం తృతీయాశ్వాసం నాట్యనమిత్తండి కథలో నాట్యనమిత్తండి ఒక శివభక్తుడు. ఈయన ఒకరోజు శ్రీయేకామ్రనాథుడి గుడికి వెళ్ళి దర్శనం చేసుకోగా ఈశ్వరుని విగ్రహం వంకరపోయిన విషయాన్ని గురించి పూజారిని అడగగా వాయురోగం వచ్చిందని చెప్పినప్పుడు దానికి సంబంధించిన వైద్య విధానంలో ఉపయోగించే చివుళ్ళ రకాలను క్రింద తెలపడం జరిగింది.

"తవిలి యావాలిచివుళు లుమ్మెత్త
చివుళులు దక్కెడివిళు లాముదము

శ్రీశైలబిల్వవనంలో పరమ యోగీశ్వరుడై ఉన్నాడని మాది రాజయ్య విన్నాడు. ఆయన శివభక్తిని గురించి శివభక్తులందరూ అనేక విధాలుగా పొగడడంతో శ్రీగిరి పర్వతం వెళ్ళి కోరికతీర మల్లరుసును సందర్శించుకోవాలని మాదిరాజయ్య గారు శ్రీశైలం చేరుకున్న సందర్భంలో చెట్ల రకాలను కింద చూడవచ్చు.

"ఒకగొమ్మశోకంబు నొకగొమ్ముసురభి
యొకగొమ్ము న్యగ్రోధ మొకగొమ్ముగ్రముక
మొకగొమ్ముఘనసార మొకగొమ్ముసెఱకు
నొకగొమ్మునందనం బొకగొమ్ముదిలక
మొకగొమ్ముసంపకం బొకగొమ్ముగోవి
యొకగొమ్ముమందార మొకగొమ్ముపకుళ
మొకగొమ్ముమారేడు నొకగొమ్ముపొన్న" (బ.పు తృ.ఆశ్వాసం: 72 పుట)

పైన పేర్కొన్న వాటిలో అశోకం, సురభి, మఱ్రి, చింత, కురవకం, పోకచెట్టు, చెరకు, నందకం, తిలకం, చంపకం, మందారం, వకుళం, మారేడు, పొన్న మొదలైన చెట్ల రకాలను దర్శించడం జరిగింది.

వాల్మీకేశ్వరుడు ఒడయనంబికి బానిస. ఈయన ఒక వనంలో ప్రవేశించినప్పుడు ఆ వనంలో అతనికి కనిపించిన చెట్లను గురించి కింద పేర్కొనడం జరిగింది.

"మూక చింతలవడి మోక మామిళ్ల
వాక నొప్పెడు సరోవరము నీక్షించి
పారిజాత వకుళ బంధూకకర్ణి
కారక్రముకకోవిదారముల్గడచి
చందన ఘనసార చంపకాశోక
మందార తరువుల కందువదాఁటి
యిమ్ముల మాదిఫలమ్ముల కురవ
కమ్ముల నారికేళమ్ముల క్రేవ" (బ.పు చ.ఆ: 107 పుట)

పైన పేర్కొన్న వాటిలో గున్నమామిళ్ళు, పారిజాత వృక్షాలు, పొగడచెట్లు, మోదుక తుప్పలు, గన్నేరు, పోకచెట్లు, కోవిదాతరులు, చందనం, చంపకం, అశోక, మందారచెట్లు, మాదిఫలాలు, గోరింట, నారికేళ తరువులు కనిపించాయి.

**వైద్యంలో వినియోగించిన చివుళ్ళు:**

బసవ పురాణం తృతీయాశ్వాసం నాట్యనమిత్తండి కథలో నాట్యనమిత్తండి ఒక శివభక్తుడు. ఈయన ఒకరోజు శ్రీయేకామ్రనాథుడి గుడికి వెళ్ళి దర్శనం చేసుకోగా ఈశ్వరుని విగ్రహం వంకరపోయిన విషయాన్ని గురించి పూజారిని అడగగా వాయురోగం వచ్చిందని చెప్పినప్పుడు దానికి సంబంధించిన వైద్య విధానంలో ఉపయోగించే చివుళ్ళ రకాలను క్రింద తెలపడం జరిగింది.

"తవిలి యావాలిచివుళు లుమ్మెత్త
చివుళులు దక్కెడివిళు లాముదము

**వృక్ష సంబంధమైన సుగంధ ద్రవ్యాలు:**

మొక్కల భాగాల నుండి తయారు చేయబడిన వాటిని సుగంధ ద్రవ్యాలు అంటారు. ఈ సుగంధ ద్రవ్యాలు మొక్కల బెరడు మరియు విత్తనాల నుండి ఏర్పడతాయి. సుగంధ ద్రవ్యాలను చాలా మృదువైన మొక్క కణజాలంతో తయారు చేస్తారు. ఇవి ఉష్ణమండల మరియు సమశీతోష్ణ ప్రాంతాల నుండి వచ్చిన దినుసులు. ఎప్పుడు మానవులు సుగంధ ద్రవ్యాల ప్రభావానికి ఆకర్షించబడ్డారో అప్పుడు వివిధ మొక్క భాగాల నుండి వివిధ సుగంధ ద్రవ్యాలను తీయడం ప్రారంభించారు.

ఓహిళుడికథలో సౌరాష్ట్ర సోమనాథుడిని నిరంతరం చేవించుకొనే ఆయన ప్రియభక్తుడి పేరు ఓహిళుడు. ఈయన స్వామికి ధూపంగా మహిసాక్షి గుగ్గులాన్ని వినియోగించేవాడు.

-----"యనుపంబగు మహిసాక్షి గుగ్గులము "
------------- – పుట .(ప్ర.పు.చ.పం) 87 ప, వ – 171)

స్వామికి ధూపంగా వేసే మహిసాక్షి గుగ్గులం అయిపోవడంతో అది లభించే ప్రాంతమైన పడమటి సముద్రతీర అతిగహనారణ్యాలలో దూరి ఎక్కడెక్కడ గుగ్గుల తరువులున్నాయో వెదకి వెదకి పరిశీలించి మహిసాక్షి గుగ్గులం సాధించి తెచ్చుకొనేవాడు. అదేవిధంగా చందనపు చెక్కలను కూడా తెచ్చుకొనేవాడు. దీనిని బట్టి మహిసాక్షి గుగ్గులం, చందనపు చెక్కలు దొరికే ప్రదేశం, అది పెరగడానికి గల వాతావరణం అతిగహనారణ్యం అని కింది పద్యం వల్ల తెలుస్తుంది.

"యంతఁ బశ్చిమ సముద్రాంతికానంత
కాంతారఘోర దుర్గంబుల కేఁగి
గుగ్గులుతరువుల కూటువలరసి
యగ్గలంబుగ మహిసాక్షి సాధించి
చొక్కంబుగా నటు శోధించి రెండు
దిక్కులు కావట నొక్కెత్తు వెట్టి
చందనతరువుల కందువ కేఁగి". (పం.చ.పు.ప్ర. పుట – 87 ప, వ – 171)

ఈ విధంగా పాల్కురికి సోమనాథుడి బసవ పురాణం, పండితారాధ్య చరిత్రలలో వృక్షాలతోపాటు అందులో భాగమైన పుష్పాలను, ఫలాలను, చెట్లను, చివుళ్ళను, ఆకులను తన కావ్య రచనకు ఇతివృత్తంగా మలచుకున్న తీరు అమోఘం. దేవుడికి నైవేద్యంగా సమర్పించిన పండు అయినా, కాయ అయినా వాటిని ప్రసాద రూపంలో భక్తులు స్వీకరించడం వల్ల అందులో ఉన్న ఔషధగుణాల వల్ల మనిషి ఆరోగ్యవంతుడిగా ఉంటాడు. అదేవిధంగా అర్చనకోసం వినియోగించిన పుష్పాలు, పత్రులలో కూడా ఔషధగుణాలు ఉండడం వల్లనే వాటిని భక్తితో ముడిపెట్టి మానవాళికి ఆరోగ్యం చేకూరే ఏర్పాటును చేశారు మన పూర్వీకులు. ఆయా కాలాలలో వెలువడిన కావ్యాలలో ప్రస్తావించబడిన పుష్ప, ఫల, వృక్షాలు మొదలైనవి ప్రస్తుత కాలానికి అందుబాటులో ఉన్నాయా? లేవా? అనే విషయాన్ని గమనించాలి. ఒక వేళ ఈ కాలానికి అందుబాటులో లేకపోతే వేటి వేటిని

మనం కోల్పోయాం అనేటటువంటి అంశాలను తెలుసుకోవడానికి కూడా సాహిత్యం ఏ విధంగా తోడ్పడుతుంది అనేది లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

**ఉపయుక్త గ్రంథ సూచిక:**


1. నరేంద్రదేవ్, జె. 2012. విశ్వవిజ్ఞాన దర్శిని. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు. 1995.
2. మురళీ కృష్ణ, కస్తూరి (సంపాదకులు). 2008. విజ్ఞాన సర్వస్వం (సాధారణ విషయ పరిజ్ఞానం). ఎమెస్కో బుక్స్, విజయవాడ.
3. రామకృష్ణారెడ్డి, రాజూరు. 2012. ప్రకృతి విజ్ఞానం. విశాలాంధ్ర పబ్లిషింగ్, హౌస్, హైదరాబాదు, 2010.
4. నరసింహం, అంతటి. 1979. ప్రబంధములలో ప్రకృతి వర్ణనలు. సమతా సాహితి, హైదరాబాదు.
5. కోనేటిరావు, జమ్మి. 1982. ప్రకృతి – పరిణామం. సూర్య ఆర్ట్ ప్రింటర్స్. విజయవాడ.
6. రంగాచార్యులు, మాడభూషి. 1991. ఆంధ్ర మహాభారతములో ప్రకృతి వర్ణనలు. శ్రీవాణి ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, నల్లగొండ.
7. గంగప్ప, ఎస్. పుష్ప సాహిత్యం. సాహిత్య సుధ (వ్యాస సంపుటి), నవోదయా పబ్లిషర్స్, విజయవాడ. డిశంబర్ 1981.
8. వీరభద్రరావు, కొత్తపల్లి(సంపాదకులు). కొండలరావు, ము.వే.సా. మనప్రాచీన కావ్యాలలో వృక్షశాస్త్రము. తెలుగు త్రైమాసిక వైజ్ఞానిక పత్రిక, ఏప్రిల్ - జూన్ 1976, తెలుగు అకాడమి, హైదరాబాదు.
9. జీవ వైవిధ్యం ప్రకృతి పరమార్థం. సూర్య దినపత్రిక, ఆదివారం, 30, సెప్టెంబర్ 2012. హైదరాబాదు.
10. జీవ వైవిధ్యం, విశాలాంధ్ర దిన పత్రిక, సెప్టెంబర్ 30, 2012, హైదరాబాదు.
11. ప్రకృతిలోంచి.. ప్రకృతిలోకి. ఆదివారం ఆంధ్రప్రభ, సెప్టెంబర్ 30, 2012, హైదరాబాదు.
12. వైవిధ్యమే జీవం, ఈనాడు ఆదివారం, సెప్టెంబర్ 30, 2012, హైదరాబాదు.
13. ప్రాకృతిక క్రాంతి సంక్రాంతి, జనవరి 9, 2011. Wikipedia.
14. తెలుగు వికీపీడియ.